విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, మే 2023

రైతులకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

- వడగళ్ల వానలతో నష్టాల్లో రైతన్నలు
- 15న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వానలు,తుఫాన్ల బీభత్సానికి అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆపార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. జాఫర్ మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని నమ్మబలికి అన్నదాతల ఓట్లు దండుకుని గద్దెనెక్కిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయలేక పోయాడని ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారేగాని ఏ ఒక్కటీ

రైతుకు ఉపయోగపడిన దాఖలాలు లేవని విమర్శిం చారు. నష్ట పోయన రైతుకు న్యాయం చేయలేని సిగ్గు లజ్జ లేని ప్రభుత్వం రాష్ట్రంలో నడుస్తోందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉరవకొండ నియోజక వర్గ పరిధిలోని కూడేరు మండలంలో కేవలం 16నెలల కాలంలోనే 11మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. శింగణమల నియో జక వర్గ పరిధిలోని శింగణమల, బుక్కరాయ సముద్రం, నార్పల, నాయన పల్లి, వెంకటాం పల్లి పుట్లూరు తదితర ప్రాంతాల్లో అరటి, దానిమ్మ మామిడి, చీనీ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఇంత జరుగుతున్నా వైసిపి ప్రభుత్వానికి అన్నదాతల పట్ల ఇసుమంతైనా చిత్త శుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కోట్లరుపాయలు విలువ చేసే పంటలు తుడిచిపెట్టుకు పోవడంతో రైతన్నలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. గత సంవత్సరం రబీ సీజన్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడం తో ఇన్సూరెన్స్ సొమ్ము బాధిత రైతులకు అందలేదని తీవ్రంగా ఆరోపించారు. ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఇప్పటి వరకు రైతు భరోసా కేంద్రాల్లో సరైన విత్తనాలు ఎరువులు లేవని దీంతో రైతులపట్ల వైసీపీ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటో అర్థమవుతోందని తూర్పార బట్టారు.ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 7వేల రూపాయలు కలుపుకొని మొత్తం 13 వేల రూపాయలు ఇస్తున్నారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సొమ్ము ఏ రైతుకు చాలదని అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు సీఎం జగన్ సహా ఏ మంత్రి వచ్చినా ఆయా ప్రాంతాల ప్రజలు తిరగ బాదాలని సూచించారు. ఉరవకొండ నియోజక వర్గ పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో బిందు తుంపర సేద్యాలకు ఉపయోగించే డ్రిప్ పరికరాలు నిరుపయోగంగా మారాయని,4 ఏళ్ళుగా 890కోట్లు విలువ చేసే పరికరాలు మూలన పడ్డాయని ఏకరువు పెట్టారు. ఆ ప్రాంతంలో పిఎ బిఆర్ కుడికాలువ క్రింద ఆయా గ్రామాల్లో 90శాతం పైపు లైన్ల నిర్మాణం పూర్తి అయ్యిందని మిగిలిన 10 శాతం పనులు పూర్తి చెయ్యగలిగితే వందల గ్రామాలకు సాగు త్రాగు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. అతి తక్కువ వర్షపాతంతో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 58 వేల ఎకరాల్లో పంటలు పండించే అవకాశం ఉన్నా వైసీపీ నాయకుల నిర్లక్ష్యంతో ఆపరిస్థితి లేకుండా పోయిందని దీనికి సీఎం జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులను నిలువునా ముంచుతున్న వైసీపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 15 న జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాఫర్ స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ ఎదుట జరగనున్న ధర్నాకు రాప్తాడు, సింగణమల, అర్బన్ నియోజక వర్గాల నుండి భారీగా రైతులు, పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు.రైతుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ సహా అనేక మంది నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్షరూపాయలు, వాణిజ్య, ఆహార పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ, శ్రీరాములు, కేశవ రెడ్డి, రమణ, నారాయణ స్వామి,రాజేష్ గౌడ్, పెద్దయ్య, రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, రాము, సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపీర పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం బీజేపీ పతనానికి ఆరంభం...ఏటీపీ : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం దేశవ్యాప్తంగా బీజేపీ పతనానికి ఆరంభమని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడాన్ని సీపీఐ జిల్లా శాఖ స్వాగతిస్తోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ విధానాలకు గొడ్డలి పెట్టుగా కాంగ్రెస్ కర్ణాటకలో విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.

రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపి రెజ్లింగ్ ఫెడరేషన్ చైర్మన్ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ కూడలిలో యువజన విభాగం నాయకులతో కలసి నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా మహిళా రెజ్లర్లు, క్రీడాకారులు ఒలంపిక్స్, కామన్ వెల్త్ పోటీల్లో బంగారు పతకాలను సాధిస్తుంటే వారికి అండగా నిలవాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఛైర్మన్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ 8మంది క్రీడా కారుల పైన లైంగిక వేధింపులకు. పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. అలాంటి సైకో పై ప్రధానికి ఫిర్యాదు చేస్తే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇది చాలద న్నట్టుగా ఆయా బాధిత కుటుంబాల పైన దాడులు చేస్తున్నా పట్టించుకోకపోవడంతో లైంగిక వేధింపులకు పాల్పడిన వారి పైన చర్య తీసుకోవాలని జనవరి నెలలో క్రీడాకారులు ఆందోళన బాట పట్టారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం కమిటీ వేసి విచారిస్తామని హామీ ఇచ్చి నాలుగు నెలలైనా పట్టించుకోకపోవడంతో ఏడు మంది మహిళా రెజ్లర్ల క్రీడా కారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. తక్షణమే నిందితులపై ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారన్నారు. ఇంత జరిగినా బిజెపి ఎంపీని కాపాడు కునేందుకు బాధిత కుటుంబ సభ్యుల పై బెదిరింపులకు పాల్పడడం, ఆర్థికంగా సహకరిస్తామని ఆశ పెట్టడం జరుగుతోందని ఆరోపించారు. 18 రోజులుగా రెజ్లర్ల క్రీడాకారులు జంతర్మంతర్లో ఆందోళన కొనసాగి స్తున్నారని దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాసంఘాలు, మహిళ, రైతు సంఘాలు, జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ మాలిక్ లాంటి ఉన్నత స్థాయి వ్యక్తులు వారికి మద్దతుగా నిలిచారన్నారు. ఇంత జరుగు తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తక్షణమే బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దేవ, శ్రీకాంత్, రాజు, నాయకులు చాంద్‌విరా, షేక్షా, జాఫర్, విజయ్, శ్రీనివాసులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల పరిశీలన

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిల్వ చేసిన జగనన్న విద్యా కానుక కిట్లను శనివారం జిల్లా కలెక్టర్ గౌతమి పరిశీలించారు. కిట్లలోని బ్యాగ్స్, వస్త్రాలను నాణ్యత ప్రమాణాలను, రికార్డ్సు క్షుణ్ణంగా చూశారు. అనంతరం జగనన్న లేఔట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. జగనన్న లేఅవుట్లో నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించేందుకు ప్రభుత్వం నిరంతరాయంగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. డీఈవో సాయిరామ్ , పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

పేదల వివాహానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - శింగనమల : శింగనమల మండల కేంద్రంలో నివాసం ఉంటున్న గాంజే మల్లీక, గాంజే అల్లాబాకష్(పెట్రోల్ మున్నా) కుమారుడు బాబావలి వివాహానికి పది వేలరుపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి యం. ఆదినారాయణ, కాయల సురేష్‌యాదవ్, శింగనమల నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, రంగస్వామి,మహ్మద్, పాల్గొన్నారు.

వ్యవసాయ గోడౌన్ నిర్మాణంలో నాసిరకం పనులు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని ప్రభుత్వ వ్యవసాయ గోడౌన్ నిర్మాణంలో ప్రైవేట్ టెండర్ నిర్వాహకులు నాసిరకంగా పనులు చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిర్మాణం జరుగుతున్న గోడ శనివారం కూలిపోవడం జరిగింది. ఇది మండల పరిధిలోని కొత్తకోట గ్రామం లో జరిగింది.మండల ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు కేంగూరి ఎర్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో రైతులకు అవసరాల కోసం ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ గోడౌన్ నిర్మాణంలో నాసి రకం పనులు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవడం లేదని, పని చేస్తున్న ప్రదేశంలో ఉన్నతాధికారుల పరిరక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్‌నాసిరకం పనులు చేస్తూ కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని, వారి టెండర్లను కూడా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మహిళకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని కృష్ణాపురం జీరో రోడ్డులో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన గర్భసంచి వ్యాధితో, అనారోగ్యం తో బాధపడుతున్న మహిళ శంషాద్‌కు శనివారం ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాష పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సహాయం అందుకున్న ఆమె మాట్లాడుతూ తన భర్త తోపుడు బండి వ్యాపారం చేస్తూ చాలీచాలని ఆదాయముతో ముగ్గురు కూతుర్లతో బతుకు బండి నెట్టుకు వస్తూ ఉన్నాను. ఇలాంటి సమయంలో తనకు గర్భసంచి వ్యాధి రావడంతో తాను జీవించడానికే ఆదాయం చాలాక ఇబ్బందులు పడుతూ ఉన్నాను. అలాంటి సమయంలో ఆరోగ్యం బాగాలేక చికిత్స చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతూ ఉండగా తమ కాలనీలో ఉన్న ఒక వ్యక్తి ఫయాజ్ భాషా వద్దకు పీల్చుకొని రావడంతో తన పరిస్థితిని విన్న ఫయాజ్ భాష తనకు ఆర్థిక సాయం అందజేశారు. ఫయాజ్ భాష నాలాంటి ఎంతోమంది పేదలకు సహాయం చేస్తూ పేదల ఇంట్లో దేవుడయ్యారని తెలిపారు. వక్ బోర్డ్ అధ్యక్షుడు షాషావలి ఉపాధ్యక్షుడు వై. మహబూబ్ బాషా వైసిపి నాయకులు చవ్వ రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి కొడవండ్లపల్లి వలి పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన సొసైటీ చైర్మన్

విశాలాంధ్ర-విడపనకల్లు : అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ చైర్మన్ వై. ప్రణయ్ రెడ్డి, ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి, జడ్పీటీసీ హనుమంతు, కన్వీనర్ బసన్న, జేసిఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, సర్పంచ్‌రఘురాం, కాంట్రాక్టర్ ఆంజనేయులు, హవళిగి, ఎంపిటిసి రాజశేఖర్, విడపనకల్ వ్యవసాయ, సహకార సంఘం సొసైటీ చైర్మన్ బి. శ్రీరాములు కలిశారు. మండల పరిధిలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

హైకోర్టు తీర్పు అభినందనీయం

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : అంతపురం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 1 నీ హైకోర్టు కొట్టివేతతో సీఎం జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం అని, ఇప్పటికైనా సీఎం జగన్మోహన్ రెడ్డి వామపక్షాలు, ప్రతిపక్షాలను అణగదొక్కేపద్ధతులు మాను కొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ దిశగా అడుగులు వేయాలని ఆయన తెలియజేస్తున్నాము. రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అప్రజాస్వామిక పద్ధతుల్లో జీవో నెంబర్ ను ఒకటిని విడుదల చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా సభలు సమావేశాలు, ధర్నాలు రోడ్షోలు, నిర్వహించకుండా భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా బ్రిటిష్ కాలమునాటి చట్టాలు 1861 ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెచ్చిన జీవోను బ్రిటిష్ వారు కూడా అమలుపరచలేదు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దుస్సాహస మైన పద్ధతుల్లో దుర్మార్గమైన పద్ధతుల్లో జీవో ఒకటిని తీసుకొచ్చి ప్రజల గొంతును నొక్కే పద్ధతిలో ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ అంశం పైన ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్, కె .రామకృష్ణ హైకోర్టులో పిల్ వేసిన తర్వాత ,టిడిపి నేతలు విద్యార్థి, యువజన నాయకులు హైకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత విచారణ అనంతరం హైకోర్టు జీవో నెంబర్ ఒకటిని కొట్టివేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాయదుర్గం సమితి గా సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించాలి అలా కాకుండా పైకోర్టుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తే అక్కడ కూడా ఇలాంటి ఫలితాలే వస్తాయి. అందుకనే ప్రభుత్వం పైకోర్టుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తే అక్కడ కూడా ఇలాంటి ఫలితాలే వస్తాయి. అందుకనే ప్రభుత్వం వెంటనే దీన్ని పరిగణనలోకి తీసుకొని దీనిని గౌరవించాలి ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడేటువంటి పద్ధతిలో హైకోర్టు తీసు కున్నటువంటి నిర్ణయాన్ని సంపూర్ణంగా హర్షం వ్యక్తం చేస్తున్నాము. పట్టణ కార్యదర్శి కోట్రేష్, తిప్పేస్వామి, నరసింహులు ,నిరంజన్ రెడ్డి ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ వన్ రద్దు చేయడంతో సీపీఐ నాయ కులు హర్షం వ్యక్తం చేశారు.సీపీఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులురమణ,మండల కమిటీసభ్యులు

మలరాయుడు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయడం హర్షించదగ్గ నిర్ణయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యదర్శి సంజీవప్ప, గోపాల్ పేర్కొన్నారు. శనివారం హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని వారు చరవాణి ద్వారా సమాచారం అందిస్తూ వారు తెలిపిన వివరాలు ఇలా ప్రజాభిప్రాయం మేరకు బహిరంగ ప్రదేశాలలో సభలు, సమావేశాలకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ వన్ హైకోర్టు తీర్పు బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని వారు పేర్కొన్నారు.ఇలాంటి జీవోలు బీజేపీ ప్రభుత్వం ఎన్ని తీర్చిన దానిని అధిగమించే శక్తిసామర్థ్యాలు, కమ్యూనిస్టు పార్టీలకు ఉన్నాయని వారు ఎద్దేవా చేశారు.

ఉరవకొండ : జీవో నెంబర్ 1రద్దు చేస్తూ హైకోర్టు జారీ చేసిన తీర్పు సర్వత్రా అభినందనీయమని తాలూకా భవన కార్మిక సంఘం అధ్యక్షులు మీనుగ మధు బాబు తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఒకటి రహస్య ఉత్తర్వును తెచ్చింది. దీన్ని అన్ని వర్గాల ప్రజలు విభేదించారు. అయినా ప్రభుత్వం తన మొండి వైఖరి కొనసాగిం చిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ జీవో ఒకటిని రద్దు చేయాలని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారని. హైకోర్టు జీవో ఒకటిని సస్పెండ్ చేస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తీర్పు అభినందనీయమని అలాగే ప్రభుత్వానికి పెద్ద చెంపపెట్టు అని మధుబాబు పేర్కొన్నారు.కాగా ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ,కార్మిక,వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తగాజుల మస్తాన్ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు మానవతా దృక్పథంతో పదివేల రూపాయలు అందించిన దండు శ్రీనివాసులు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గాజుల మస్తాన్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమానికి పసుపు చొక్కావేసుకొని, పసుపు సైనికుల్లాగా ముందుండి తెలుగుదేశం పార్టీ విజయకేతనానికి నాంది పలకడంలో ముందు నిలిచే వ్యక్తి, యువతకు ఆదర్శప్రాయుడు, నిబద్ధతగల సీనియర్ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం, ఇంతవరకు తాను పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15న ఏపీ ఈపీసెట్ పరీక్ష ప్రారంభం

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఏపీ ఈపీసెట్ 2023 పరీక్ష ఈనెల 15 న ప్రారంభం కానుందని చైర్మన్, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్, కన్వీనర్ ఆచార్య శోభ బిందు పేర్కొన్నారు. శనివారం విశ్వవిద్యాల పరిపాలన భవనంలోని సెమినార్ హాల్లో పాత్రికే యుల సమావేశం నిర్వహించారు.ఉపకులపతి మాట్లాడుతూ..మే15నుండి18వరకు ఇంజనీరింగ్, 22 నుండి 23వరకు అగ్రికల్చరల్, ఫార్మసీ విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా పరీక్ష జరుగుతున్నారు. మొత్తం 337733మంది విద్యార్థు లు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఉదయం వేళల 7:30నుండి 9:30వరకు, మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడుగంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. హాల్ టికెట్లో తప్పిదాలు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా ఫోను లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని కోరారు. అభ్యర్థులు తమ పాదాలకు గాని చేతుల కు కానీ కెమికల్స్, మెహందీ, ఇంకు పదార్థాలను పూసుకోవద్దని సూచించారు. ఆన్లైన్ సర్వర్ సమస్యలుఎదురైతే అక్కడే ఉన్న ఇన్విజిలేటర్లకు తెలియజేయాలని తెలిపారు.

సంక్షేమ హాస్టల్‌ను అద్దెకు ఇచ్చిన వార్డెన్

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలోని బిసి సంక్షేమ బాలికల వసతి గృహంలో పలువురు బయట వ్యక్తులకు హాస్టల్‌లో సకల వసతులు కల్పిస్తున్నట్లు మండల కేంద్రంలో పలు వురు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. వేసవి సెలవులు రావడంతో వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినిలు తమ ఇళ్లకు వెళ్ళారు.సెలవుల్లో భాగంగా విద్యార్థి నిలు కూడా ఎవరూ లేకపోవడంతో ప్రభుత్వ వసతి గృహంలో బయట వ్యక్తులు ఉంటూ వంటావార్పు చేసుకుంటున్నారు. వసతి గృహం వార్డెన్‌కు అద్దెను కూడా చెల్లిస్తున్నట్లు సమా చారం. ప్రభుత్వ నిబంధనల మేరకు వసతి గృహం నందు పనిచేసే కాంట్రాక్టర్ వాచ్మెన్ ఎవరో ఒకరు ప్రతి రోజు వసతి గృహానికి భద్రత కల్పిం చాల్సి ఉంది. వసతి గృహానికి భద్రతగా ఎవరు ఉండకపోవడంతో రాత్రి సమ యాల్లో కొందరు బయట వ్యక్తులు వస్తూ వసతి గృహంలో నిద్రిస్తు న్నట్లు తెలు స్తోంది. హాస్టల్‌లో పలు రికార్డులు, వంట సామాగ్రి, విద్యార్థులకు సంబంధించిన విలువైన వస్తువులు ఉంటాయని, వాటికి భద్రత కరువైందని చర్చించుకుంటు న్నారు. వసతి గృహ రక్షణ గోడ కూడా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. పై కప్పు కూడా పెచ్చులుడు తుంది.అయినా వసతి గృహాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. హాస్టల్లో ఉన్న బాలికలు అనేక ఇబ్బం దులకు గురవు తున్నట్లు పలు మార్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమ యంలో బాలికలలు అనారోగ్యానికి గురైనా,లేదా ఏదైనా ప్రమాదానికి గురైనా వారిని ఆసుపత్రికి తీసుకెళ్లే అవకాశం కూడా లేదు. హాస్టల్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగుల సంచారం పెరిగి ంది. వసతి గృహం చుట్టూ అనారోగ్యకర వాతావరణం నెలకొంది.బాలికలకు రక్షణ, సురక్షి త మంచినీరు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసతి గృహం ప్రారంభం నాటి నుండి నేటి వరకు విద్యార్థుల యొక్క సమస్యలు పూర్తిస్థాయి లోపరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

విశాలాంధ్ర - బ్రహ్మసముద్రం : మతోన్మాద బిజెపి పార్టీకి కర్ణాటక ఎన్నికల ఫలితాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చెంపపెట్టు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, పట్టణ కార్యదర్శి ఓంకార్‌లు పేర్కొన్నారు. శనివారం వారు కర్ణాటక ఎన్నికల ఫలితాలలో భాగంగా మాట్లాడుతూ మతోన్మాద బిజెపి పార్టీకి కర్ణాటక ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడిదారులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని, మోదిని తరిమికొట్టే రోజులు కర్ణాటక ప్రజలు తొలిమెట్టు వేసారన్నారు. రాబోవు రోజుల్లో జరిగే ఎన్నికలలో ప్రతి రాష్ట్రంలోనూ ఇదే మాదిరిగా ఫలితాలు ఉంటాయని వారు జోస్యం చెప్పారు. గతంలో ఇచ్చిన నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు డిజిటల్ ఇండియా మేకింగ్ ఇండియా నినాదాలు హామీలను కర్ణాటక ప్రజలు దృష్టిలో ఉంచుకొని గుడపాట తీర్పును కర్ణాటక ప్రజలు బిజెపికి బహుమతి గా నరేంద్ర మోడీకి అందించారన్నారు.

ఉరవకొండ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో ఆ పార్టీ నాయకులు పీసీసీ డెలిగేట్ సభ్యులు వడ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ఉరవకొండలో బాణాసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి చెంప పెట్టు అని కర్ణాటక రాష్ట్రంలో ప్రజా స్వా మ్యం విజయం సాధించిందని, కర్ణాటక ప్రజలు మత రాజకీయాల్ని తిరస్కరి ంచారని, దేవున్ని,మతాలను అడ్డం పెట్టుకుని బీజేపీ గెలవాలనుకుంది కానీ మత రాజకీయాల్ని చేసి దేశాన్ని అమ్మేస్తున్న వారికి కన్నడ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యశక్తులు కలసి నియం తృత్వ పాలనకు స్వస్తి పలికాయని దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పట్టు సాధిస్తుందని రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీనికి కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో గెలిపిం చిన కర్ణాటక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజుకి, మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు ఆర్.నవీన్ చౌదరి, మల్లికార్జున, రాముడు, గోవిందు, పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : కళ్యాణదుర్గం పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి శనివారం సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ప్రచార కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, నాయకులు మాల ఎర్రి స్వామి, దొడగట్ట ఎర్రి స్వామి, బోయ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సాధించిందని, అలాగే బళ్లారి జిల్లా కాంగ్రెస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. నాగేంద్ర భారీ మెజార్టీతో విజయం పొందారు. బళ్లారి సిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారా భరత్ రెడ్డి కూడా విజయం సాధించారు. వీరికి బళ్లారి రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపనగుడి వీరాంజనేయులు, రాయపురం మర్రిస్వామి, కుంటనల్లి రాజేష్,యాల్పిశర్మస్, జ్వాలరాసి ఓబులేసు,కమర్చేడుశివప్ప,ఎమ్మెల్యేఅభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

అ'పూర్వ' కలయిక

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 2000-2001 బ్యాచ్ విద్యార్థులు శనివారం అపూర్వ సమ్మేళ నం కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తరగతి గదులకు వెళ్లి నాటి జ్ఞాపకాలను నెమరే సుకున్నారు. ఒకరికి నొకరు యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ఈశ్వర్‌రెడ్డి, నిర్మల, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు పూలమాలలు సాలువాలతో సత్కరించి జ్ఞాపికాలను అందజేశారు. పూర్వవిద్యార్థులు శివ,నాగార్జున,బాబు, శ్రీకాంత్, శ్రావణ్, దానవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రిని అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తన జన్మదినాన్ని పురస్కరించు కొని బాస్కెట్ బాల్స్ మరియు క్రీడ సామగ్రిని అందించారు. ఈ క్రీడా సామగ్రిని పయ్యావుల కేశవ్ తరఫున తెలుగుదేశం పార్టీ నాయకులు జెండా సలాం, రహంతుల్లా ద్వారా క్రీడాకారులకు శనివారం పంపిణీ చేశారు. క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే కేశవ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పాదయాత్ర చేస్తే అక్రమ అరెస్టులా...?

విశాలాంధ్ర-గుంతకల్లు : జై భీమ్ పార్టి అమరావతి రైతులకు మద్దతుగా పాదయాత్ర చేయడానికి సిద్ధమైన జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ పాదయాత్రను అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ గుంతకల్లు జై భీమ్ పార్టీ నాయకులు స్థానిక శనివారం అంబేత్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. గుంత కల్లు నియోజకవర్గం ఇంచార్జ్ బేపార్ గౌసియా మాట్లాడుతూ... అయ్యా జగన్.. జివో నెంబర్ వన్ కోర్టు రద్దు చేసిన రద్దు చేసిన విషయం మీకు వినిపించలేదా కనిపించలేదా చేతకాని రాజకీయాలు ఎందుకు చేస్తున్నావని అన్నారు. ప్రజల మీద రైతుల మీద జరుగుతున్న అన్యాయాలను దౌర్జన్యాలను తెలియజేయడానికి బయలుదేరిన జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రవణ్ కుమార్ ఆ పార్టీ కన్వీనర్లు, ఎమ్మెల్యే అభ్యర్థులను అరెస్ట్ చేయడం దుర్మాగం అన్నారు. మీరు చేసే పనిలో నిజాయితీ ఉంటే ఎందుకు అడ్డుకుంటున్నారు. మీకు చేతనైతే ముఖాముఖి కి మా అధినేత శ్రవణ్ కుమార్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం మీ వైసీపీ ఎమ్మెల్యేలకు మినిస్టర్లకు ఉందా అన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని గుర్తించారా జగన్ గారు త్వరలోనే మిమ్మ ల్ని గద్దె దింపుతామని మండిపడారు.బడుగు బలహీన వర్గాల బలాన్ని ఐక్యమై నిరూపిస్తామని కచ్చితంగా మిమ్మల్ని ఇంటికి సాగపంపుతామని అన్నారు.ఈ నిరసనలో జిల్లా కన్వీనర్ సూరిబాబు,టౌన్ ప్రెసిడెంట్ పీజీ. రాజేష్,సిమెంట్ వల్లి, నజీర్, ఉరవకొండ ఇంచార్జ్ సువర్ణ,మోహన్, కుమార్, పెద్దన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, మే 2023

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : ఈ నెల 15 న మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టనున్న మద్దతు పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ముత్యాల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గలం పాదయాత్ర ఈనెల 15వ తేదీన 100 రోజులు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా పాదయాత్రకు మద్దతుగా మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 15 న ఉదయం 8 గంటలకు పాదయాత్రను అనంతపురం రూరల్ మండలంలోని చిన్నంపల్లి పంచాయతీ సజ్జల కాలువ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి సాగుతుందన్నారు. అలాగే కురుకుంట , అక్కంపల్లి, ఎన్ఆర్ కాలనీ మరియు కక్కలపల్లి కాలనీ మీదుగా పాపంపేట లోని జియో ఆఫీస్ ఎదురుగా ఉన్న రామాలయం గుడి దగ్గర వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. కావున మండల వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తరలివచ్చి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ అమరేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షుడు బెస్త నాగార్జున, టీఎన్ఎస్ఎఫ్ రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు భార్గవ్ గౌడ్, మాదెం సూర్యనారాయణ, రెడ్డి, దండు ఓబులేసు, దామాజిపల్లి హరినాథ్ రెడ్డి, తెలుగు రైతు గేటు కిష్టప్ప, మాజీ సర్పంచ్ కిష్టప్ప, కోళ్ల సూరి, చెన్నకేశవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా నీడలోనే పేదలకు న్యాయం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలో జరుగుతున్న సిపిఐ శిక్షణా తరగతుల్లో వందలాది మంది పార్టీ కార్యకర్తల మధ్యన రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, కాటమయ్య, వేమయ్యయాదవ్, శివప్పల సహకారంతో 90 ఏళ్ల వయస్సులో 60 ఏళ్ల నా పార్టీ అనుభవం నేటితో సంపూర్ణంగా సాకారమైందని, భారత కమ్యూనిస్ట్ పార్టీకి కొన ఊపిరి ఉన్నంత వరకు పనిచేస్తానని సీనియర్ నాయకుడు ఆనందం వ్యక్తం చేసారు. నా అనుభవంలో ఎన్నో సమస్యలను కష్టనష్టాలను చూసానని, నా కళ్ల ముందే ఎంతోమంది ఉద్యమ పోరాటాలు చేస్తుంటే వారిని ప్రోత్సాహించి ముందుకు నడిపించానని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న విప్లవ గీతాలు

లేపాక్షిలో మొదటి సారి సిపిఐ పార్టీ రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా వివిధ ప్రదేశాల నుండి కమ్యూనిస్ట్ అనుబంధ ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రజా నాట్యమండలి ప్రత్యేక ఆహ్వానితులు లేనిన్, కుళ్లాయప్ప, ఆంజనేయులు, పుల్లయ్య, ప్రసాద్ లు కలిసి సమయ సందర్భాను సారం వివిధ విప్లవ గీతాలను డప్పు కోడుతు పాడినపాటలు సభికులను ఉత్తేజ పరిచాయి. చెట్టును పెంచితే చివరి వరకు తోడు వుంటుందని, అరుణ పతాకమా లాల్సలాం, రాయలు ఎలిననాటి రతనాల సీమ తదితర గీతాలు ఎంతో చక్కగా ఆలపించారు.

క్రికెట్ పోటీల పోస్టర్ల విడుదల

విశాలాంధ్ర-సికేపల్లి: రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

ప్రకాష్ రెడ్డి సహకారంతో ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే శ్రీ సత్యసాయి , ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ డా. వై.యస్.ఆర్. మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే చెన్నేకొత్తపల్లి లో ఆవిష్కరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మొదటి బహుమతి రూ.1.20,000 మరియు కప్, రెండో బహుమతి రూ.60,000 మరియు కప్, మూడో బహుమతి రూ.30,000 మరియు కప్, నాల్గో బహుమతి రూ.15,000 మరియు కప్ ఉంటుందన్నారు. పోస్టర్ కార్యక్రమంలో మండల కేంద్రంలో రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఎస్సై కౌన్సిలింగ్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో జాతీయ రహదారిలో కొడికొండ చెక్ పోస్ట్ అత్యధిక లోడలతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఆటో డ్రైవర్లకు ఎస్సై శ్రీనివాసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై మాట్లాడుతూ గార్మెంట్స్ కి వెళ్లే మహిళలు ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు క్షేమంగా వెళ్లాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికుల్ని వేసుకో రాదన్నారు. సీట్లకు మించి ఎక్కువగా వేసుకుంటే కఠిన చర్యలు తప్పవని సూచించారు. అతివేగం అత్యంత ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలన్నారు. లేనిపక్షంలో కఠిన ఉంటాయని ఎస్సై తెలిపారు.

ఆత్మీయ సమావేశానికి పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణము నందు జాతీయ

రహదారుల భవనాలు అత్యధిక గృహం నందు శనివారం ముస్లింల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం ఈనెల 14వ తేదీ తిరుపతిలో బాబు జగజీవన్ రావు హాల్ నందు జరుగుతున్నది. ఈ ఆత్మీయ సమావేశం కు శ్రీ సత్యసాయి జిల్లాలోని ముస్లిం సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు రియాజ్,ఖదీర్,అయూబ్ ఖాన్, సన్నావుల, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండగా

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: గత సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్

షాక్ తో మృతిచెందిన పంతులచేరువు ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజినప్ప కుటుంబానికి అండగా నిలిచారు. 1999-2000 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు. ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామంటూ బరోసానిస్తూ 31.500 రూపాయలు ఆర్థికసాయం అందించారు. తన మిత్రుని జ్ఞాపకాలను తలచుకొంటూ ఆవేదన చెందారు. ఆర్థిక సాయం అందించిన తోటి మిత్రులను పలువురు అభినందించారు.

ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని లింగిశెట్టి పాలెం లోని ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు జనార్ధన్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో భాగంగా తమల పాకులు, తులసి ఆకులు,వివిధ పూలలతో మాలలు తో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అర్చకులు జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి పనికి దైవ ఆశీస్సులు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి వ్యక్తి దైవభక్తిని పెంపొందించుకోవాలని, దీంతో మనశ్శాంతి అనేది చేకూరుతుందని వారు తెలిపారు.

లోక్ అదాలత్ కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ఆవరణలో జాతీయ లోక్

దాలత్ శనివారం నిర్వహించడం జరిగినది. ఇందులో మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎం శంకర్రావు ,ముజీబ్ పసవల సయ్యద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, ఏజీపీ భాస్కర్ రెడ్డి ,ఎస్‌బి ఐ బ్రాంచ్ మేనేజర్లు పెనుకొండ మరియు గోరంట్ల యూనియన్ బ్యాంక్ మేనేజర్ మరియు పాల్గొన్న సమావేశంలో జడ్జీలు మాట్లాడుతూ రాజీ పడితే కోర్టు ఫీజులు కూడా వాపసు వస్తాయి కోర్టుల చుట్టూ తిరగడం కాలయాపన కక్ష దారులు రాజీమార్గంగా పోతే సమయం వృధా కాదని,కక్షలు పెరగమని,ప్రశాంత వాతావరణ జీవించు టకు మీ కేసుల పరిష్కారం కావడానికి మెగా లోకదాలత్ ద్వారా రాజీమార్గమే మేలని వారు తెలిపారు. న్యాయవాదులు, లోక్ అదాలత్ మెంబర్స్, శ్రీనివాసులు, నాగిరెడ్డి, జావిద్,అశ్వత్ నారాయణ మోహన్ నాయక్, అశ్వత, రాజేష్ నాయక్ , బ్యాంకు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుడికట్టు సంబరాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : గుడి కట్టు సంబరాలు విజయవంతం చేయాలని కురుబ సంగం నాయకులు కోరారు. శనివారం సాయి ఆరామంలో సత్యసాయి జిల్లా కురుబ సంగం నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుబ సంగం నాయకులు మాట్లాడుతూ సత్యసాయి కురువ కులస్తులంతా గుడికట్టు సంబరాలకు అనంతపురంలో జరుగునని పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజంస శ్రీనివాసులు,సామకోటి ఆదినారాయణ,నెమలి వరం ఈశ్వరయ్య, మల్లికార్జున, శివానంద, ఎజ్జే చెన్నప్పా, కృష్ణమూర్తి, బులుగుండ్ల శ్రీనివాసులు, అంగడి ప్రభాకర్, కమ్మాన్న, కేశని ఆదినారాయణ, శివ, రమేష్, ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, రవ, సురేష్, చంద్ర, కొనకోండ్ల రాజేష్, అవిలి కొండ వెంకటేష్, ఎల్ఐసి వెంకటేష్, లోకనాథ్, ట్రెజరర్ నాగన్న, పిడుగు కృష్ణమూర్తి, కోటి మల్లేష్, కొనకొండ్ల ఈశ్వరయ్య, వలిగొండ రామకృష్ణ, కమటం ఈశ్వరయ్య, లింగ ప్రసాద్, బండి కాశీ విశ్వనాథ్, జేఎస్టీయూ ఆదినారాయణ, మోడీమి ఆదినారాయణ, బిల్లే బాలకృష్ణ, కురుబ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి ఇటీవల పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తొగట వీర క్షత్రియ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొదెం వీరాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ 2023-24 సంవత్సరపు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి 541 మార్కులకు పైగా టాపర్గా నిలిచిన తొగట వీర క్షత్రియ విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం అని వారు తెలిపారు. మా తోకటి వీర విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మాపై ఉండడంతో తాము ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మొదటి ప్రోత్సాహక బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలు,మూడవ బహుమతిగా 25 వేల రూపాయలు,నాల్గవ బహుమతిగా పదివేల రూపాయలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ప్రోత్సాహక నగదు బహుమతి తో పాటు జ్ఞాపికలను కూడా అందజేస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. జిల్లాల వారీగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 541 మార్కులు పైగా సాధించిన విద్యార్థుల యొక్క వివరాలను ఈ నెల 27వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు మార్కుల జాబితా కుల ధ్రువీకరణ పత్రము చిరునామా తో కూడిన వివరాల వివరాలను ఆయా జిల్లాల తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులకు పంపాలన్నారు. ఈ ప్రోత్సాహక బహుమతులను ఒక స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ విజయాలను సాధించి సమాజానికి తొగట వీర క్షత్రియ కులానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకొని రావాలని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలు పేర్లు నమోదు చేసుకునేలా కృషి చేయాలని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నేలకోట పంచాయతీలో గల గ్రామ సచివాలయంలో వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. తొలుత రైతులతో నేరుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.76.50 లక్షలు విలువైన వ్యవసాయ పరికరాలను వారు పరిశీలించారు. అనంతరం వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యవసాయ పరికరాలు నేలకోట ఏలుకుంట్ల గ్రామాలకు చెందిన క్లస్టర్ పరిధిలోని రైతులకు మైక్రో వాటర్ షెడ్ పథకం ద్వారా 379 యూనిట్లు గల స్ప్రింక్లర్లు, పైపులు, తర్పాలను 279 మంది రైతులకు తాను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. డ్వామా పీడీ.రామాంజనేయులు,

అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ రవీందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్, అశోక్ కుమార్, ఎంపీటీసీ.కేశవ, అగ్రో సంస్థ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు నేలకోట ఓపిరెడ్డి, కేశవ, వెంకటేష్ నాయక్, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, బుద్దారెడ్డిపల్లి, నారాయణరెడ్డి ,బాలప్ప, శంకర్ రెడ్డి, రమేష్, బిల్వంపల్లి హరి, తదితరులు పాల్గొన్నారు.

30 నిమిషాలలో ముగిసిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-చిలుమత్తూరు : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం 30 నిమిషాల్లో మామ అని ముగించారు. మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపీపీ నలుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు మిగిలిన వారందరూ గైర్హాజరయ్యారు.

ఎంపీపీ పై అసమ్మతి వర్గం కన్నెర్ర... పెద్దలు సమీక్షంలో 18 నెలలు ఎంపీపీగా పురుషోత్తం రెడ్డిని ఉండాలని నిర్వహిస్తే మాట తప్పుతున్నాడని ఎంపీపీ అసమ్మతి వర్గం మండిపడుతున్నారు కొడికొండ చెక్ పోస్ట్ లో అసమ్మతి వర్గం ఎంపీటీసీలు పదిమంది విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక సమస్య ఎన్నికల్లో 15 మంది ఎంపీటీసీ సభ్యులు గెలపొందారు అయితే 18 నెలలు ఒకరు మరో 18 నెలలు ఒకరు 24 నెలలు ఒకరని పెద్దల సమక్షంలో ఎంపీపీ పదవులు పంచుకున్నారు అయితే మొదటిసారి ఎంపీపీకి పురుషోత్తం రెడ్డి రెండవసారి వై జగన్మోహన్

రెడ్డి మూడవసారి సాని శిల్పాన్ని నియమించాలని పెద్దలు సమక్షంలో ఒప్పందం కుదిరింది అయితే ఎంపీపీ రాజీనామా చేయడం లేదని వీరి మండిపడుతున్నారు. ఈ రాజీనామా విషయంపై ఎమ్మెల్సీ దృష్టికి కూడా తీసుకెళ్లమన్నారు. అలాగే పెద్దలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్తామని పదిమంది ఎంపీటీసీలు సభ్యులు వెల్లడించారు. వైస్ ఎంపీపీ బైరెడ్డి ఎంపిటిసి మంజునాథ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సానే శిల్ప అంజలి, సుధాకర్, ఆదినారాయణప్ప, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, బాబాయ్ నాయక్, సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్లు పాల్గొన్నారు.

బీసీ ద్రోహంపై ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ టీడీపీ కార్యాలయం నందు శనివారం

తెదేపా నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అత్యంత తీవ్రంగా నష్టపోయింది, దగాకు, అణచివేతకు గురి అయినది బీసీలు ఎంతో మహోన్నత లక్ష్యం కలిగిన సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు. బీసీల కోసం ఖర్చు చేయాల్సిన 75 వేల కోట్లను దారి మళ్లించి ఆర్థికంగా అనగదొక్కారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కూడా రాణించాలి, రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు ,చంద్రన్న కల్పించిన 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి కుదించారు. 16,800 పదవులు దూరం చేసారు. 650 మందిపై తప్పుడు కేసులు పెట్టారు, 2,500 మంది బీసీలపై దాడులు, దౌర్జనాలకు దిగారు. ఎంతో మంది తెలుగుదేశం పార్టీ బీసీ నేతలపై అకారణంగా కేసులు పెట్టారు. దాడులకు పాల్పడ్డారు, సోషియల్ మీడియా వేదికగా మహిళ నేతలపై వేధింపులకు దిగారు. సీఐడీ విచారణ పేరుతో అవమానించారు. అందుకే ఈ నెల 18 నుండి 22 వరకు జగన్ రెడ్డి అరాచకాలపై బీసీలందరిని ఏకం చేస్తూ పోరు బాటకు పిలుపునిచ్చాము. జగన్ రెడ్డిని గద్దె దింపి బీసీ బాంధవ్య డైన చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటాము వారు తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, రాష్ట్ర కురుబ సాధికారకన్వీనర్ రమణ,వడ్డే వెంకట్,గిరిధర్ గౌడ్,రాజగోపాల్, అశ్వర్థనారాయణ ,శంకరప్ప,ఆదిశేషు,అనిల్‌కుమార్,నాగరాజు,శరత్ పాల్గోన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాజీమార్గమే రాజ మార్గమని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. శివపార్వతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ధర్మవరం కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శివపార్వతి మాట్లాడుతూ రాజీ మార్గంలోనే కక్షిదారుల కేసులు సత్వర పరిష్కారం అవుతాయన్నారు. ఈ జాతీయ మెగా లోక్ అదాలతో 319 కేసులు పరిష్కారం కావడం జరిగిందని వారు తెలిపారు. పరిష్కారమైన కేసులలో గొడవ కేసులు 76, అక్రమ ఇసుక రవాణా కేసులు 6, చెక్ బౌన్ కేసులు3,భూమి తగాదా కేసులు 5, ప్రామిసరీ నోట్ల కేసులు 01, భార్యాభర్తల కేసులు 0 1, బ్యాంకు రుణం కేసులు 16 (రూ.7,69,500) గేమింగ్ కేసులు 211(రూ.1,21,487) మొత్తం వెరసి 319 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీతోపాటు సీనియర్, జూనియర్, న్యాయవాదులు, కోర్టు డివిజన్ పోలీసులు, కచ్చిదారులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం

ధర్మవరంటౌన్ : కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో ముందంజలో ఉండడంతో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగన్న అమిర్ భాషలు నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద శనివారం ఉదయం బాణాసంచా పేర్చుతూ, మిఠాయిలను పంపిణీ చేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన అశ్వర్థ నారాయణ, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి..అమీర్ భాష, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి. ఎం. నరేంద్రలు మాట్లాడుతూ నేటి కర్ణాటక ఎన్నికల ఫలితాలలో రాహుల్ సునామి మొదలైందని, వారి నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ సునామీలో మోడీ మానియా కొట్టుకుపోయింది అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడం అన్నది ఒక సంకేతమని, దీంతో ఇకనుంచి దేశంలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఇంత స్పష్టమైన మెజారిటీ ఇచ్చి అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకుల శ్రేణులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వాల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కర్ణాటకలో మొత్తం 224 స్థానాలకు గాను 135 స్థానాలలో కాంగ్రెస్ కైవసం చేసుకోవడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చైతన్య తో పాటు సురేష్, గణేష్, గిరీష్, ఇంద్ర, నాగేంద్ర, లక్ష్మీనారాయణ తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగళి : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పురవీధుల గుండా ర్యాలీగా బస్టాండ్ కు చేరుకొని బాణసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకొని ఒకరికొకరు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కన్వీనర్ లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న మధుగిరి, సిరా, పావగడ తదితర నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారని లోకేష్ తెలిపారు. దేవరాజ్, చిక్కవన్నప్ప, కన్వీనర్ లోకేష్, మారుతి, నరసప్ప, సన్నప్ప, వనేష్ గౌడ్, త్యాగరాజ్, వీరభద్రప్ప, వాల్మీకులు గంటానాగరాజు, లింగరాజు, కరియన్న, రాజన్న, రమేష్, మాలింగప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : సత్య సాయి జిల్లా మండల కేంద్రం రోద్దంలో శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి కేరింతలు ఈళ్లలతో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబు ప్రసాద్, మడక అంజన్నప్ప, నీరుగంటి నాగన్న, ఉగ్ర నరసింహులు, రామాంజనేయులు, సిపిఎం నాయకులు సబి తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సాధించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బెల్లం నజీర్, పీసీసీ సభ్యులు మహబూబ్ బాషా తెలిపారు. కొత్త చెరువులో పాత ఆంధ్ర బ్యాంకు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండాలు చేత పట్టుకుని తప్పెట్లతో నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాన సంచారాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మారాల ఓబులేసు, మోహన్, మహబూబ్ బాషా, సనవుల, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పేనుకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల శనివారం దర్గా సర్కిల్ నందు కాంగ్రెస్ పార్టీ

పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నరసింహులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సా ర్, గంగాధర్, సుదర్శన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, నరహరి, బి కే నాయక్, గోవిందప్ప, లక్ష్మీనారాయణ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రొళ్ల : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సాధించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గౌడప్ప, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అన్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, గంగారామ్, డాక్టర్.వెంకటరమ ణప్ప, రంగనాథప్ప, ఆవినకుంట సతీష్, మాజీ సర్పంచ్ నాగరాజు, మెడికల్ గంగన్న, దమ్మరహట్టి రామన్న, మెడికల్ పవన్ కుమార్, పెయింట్ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా 138 సీట్లు రావడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లేపాక్షి బస్టాండు నందు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంక, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుపై టాపాసులు పేల్చి సంతోషంను వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సదురుద్దీన్, రామాంజినేయులు, జబీవుల్లా, రియాజ్, మన్సూర్, అన్వర్భాషా, హాస్బిబ్, ఇర్ఫాన్, ముబారక్, ఆనంద్, బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.